క్లుప్తంగా

ప్రతీ విద్యార్థి కష్టపడి చదవాలి

బాలనగర్ ఎంఈఓ హరిశ్చందర్ నాయక్



విద్యార్థులకు సూచనలు ఇస్తున్న హరిశ్చందర్ నాయక్

కుల్కచర్ల: ప్రతీ విద్యార్థి కష్టపడి చదివితే విజ్ఞానం పెంపొందుతుందని గిరిజన ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు, బాలనగర్ ఎంఈఓ హరిశ్చందర్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామ పరిధిలోని గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వాలు మనకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంచుకున్న లక్ష్యం వైపు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంగ్లంలో విద్యాబోధన అందిస్తున్న తరుణంలో విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటీ సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్



ఆలయ ప్రాంగణంలో రావిమొక్క నాటుతున్న అశోక్‌కుమార్

పరిగి: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్ పేర్కొన్నారు. కార్తీక మాసం సందర్భంగా ఆదివారం పట్టణ కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రావి మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్తీక మాసం ఎంతో పవిత్రమైందన్నారు. ఈ మాసంలో ఏ పని చేసినా అది సిద్ధిస్తుందని పురాణాలు చెబుతున్నాయన్నారు. అంతే కాకా రావి చెట్టుతో ఎన్నో రకాల ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఆలయానికి దైవదర్శనానికి వచ్చినప్పుడు తప్పకుండా రావి చెట్టు క్రింద కొంత సేపు సేదతీరాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంతి పార్థసారథి, రఘుమోహన్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, సత్యం, సత్తయ్య, యావయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


వైభవంగా సదర్



దున్నలతో డాక్టర్ రవీంద్రయాదవ్, మధుసూదన్‌యాదవ్

కొడంగల్ రూరల్: అఖిల భారత యాదవ మహాసభ కొడంగల్ సదర్ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడాది 5 దున్నపోతులతో దూంధాంగా నిర్వహించారు. గాడిబాయి శివాలయం నుంచి మహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, వినాయక చౌరస్తా నుంచి అంబేడ్కర చౌరస్తా వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు.

మైసమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న గ్రామస్తులు

నందిగామ: మండల పరిధిలోని నర్సప్పగూడలో ఆదివారం మైసమ్మ దేవాలయ నిర్మాణానికి గ్రామస్తులు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ స్థలంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేవాలయ నిర్మాణానికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. మూడునెలల్లో నిర్మాణం పూర్తి చేయనున్నట్లు వారు తెలిపారు.

సర్వేకు సహకరించాలి

తుక్కుగూడ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ ప్రక్షాళనకు రాష్ట్రంలోని వివిధ పార్టీల నాయకులు సహకరించాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. దేశంలో నమామీ గంగే మిషన్‌తో గంగానదిలో మురికి క్లీన్ చేస్తున్న బీజేపీ, తెలంగాణలో మాత్రం మూసీ పునర్జీవాన్ని వ్యతిరేకించడం ఏమిటని ప్రశ్నించారు. మూసీని ప్రక్షాళన చేసి, గంగానది నీరు తీసుకొస్తే నల్గొండ జిల్లా వరకు కాలుష్యం తగ్గుతుందన్నారు.

నిరుపయోగం.. కంపోస్టు షెడ్డు

- తడి, పొడి మొత్తంగా సేకరణ
- పల్లెల్లో అమలుకు నోచుకోని చెత్త వేరుచేసే పద్ధతి
- అవగాహన లోపంతోనే వేరు చేయలేని పరిస్థితి



నీటూరులో నిరుపయోగంగా కంపోస్టు షెడ్డు

దౌల్తాబాద్: పల్లెలు పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో గత టీఆర్ఎస్ ప్రభుత్వం పల్లెప్రగతి కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. పట్టణాల మాదిరి పల్లెల్లోనూ ఇంటింటికి తిరుగుతూ చెత్త సేకరిస్తున్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి ఇవ్వాలి. కానీ ఈ విషయంలో ప్రజలకు అవగాహన కొరవడడంతో తడి, పొడి చెత్తను కలిపి ఇస్తున్నారు. ఈ విషయంలో పారిశుద్ధ్య సిబ్బంది విఫలమవుతున్నారు. సిబ్బంది సేకరించిన చెత్తాను దిబ్బల్లోనే ఒకే చోట పారబోయాల్సి వస్తోంది.

అలంకారప్రాయంగా నిర్మాణాలు....

మండలంలో 33 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి పంచాయతీకి రూ.లక్షలు ఖర్చు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కంపోస్టుషెడ్డులను నిర్మించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేయడం కోసం విడిగా గోడలను కట్టారు. ప్లాస్టిక్ డబ్బాలు, సీసాలు, పేపర్లు, అట్టముక్కలు, కరెంటు వస్తువులు పాత దుస్తులు ఇలా వేరేచేసేందుకు ఏర్పాట్లు చేశారు. చెత్త సేకరణకుగాను ఇంటింటికి నీలి, ఆకుపచ్చ రంగుల బుట్టలను ఉచితంగా పంపిణీచేశారు. వాటిని ఒకేసారి పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారు. గ్రామానికి ఒక ట్రాక్టర్‌ను కేటాయించారు. దీంతో అక్కడ సిబ్బంది వెళ్లి చెత్త సేకరిస్తుంది. పల్లెల్లో తడి, పొడి చెత్తను వేరు చేయకపోవడంతో పంచాయతీ కార్మికులు షెడ్లలో వేరుచేయలేకపోతున్నారు. దీంతో కంపోస్టుషెడ్డులు వృథాగా తయారవుతున్నాయి.

కంపోస్టు ఎరువుతో రైతులకు మేలు....

తడి చెత్తను విడిగా సేకరిస్తే కంపోస్టు షెడ్ల తొట్టిలో వేసి సేంద్రియ ఎరువును తయారు చేసుకోవచ్చు. ప్రతి పంచాయతీల్లో గతంలో వానపాములను కొనుగోలు చేశారు. సేంద్రియ ఎరువు తయారీకి 40–60 రోజుల సమయం పడుతుంది. ప్రారంభంలో బాగా చేసి ప్రస్తుతం పట్టింపులేకుండా పోయింది. సేంద్రియ ఎరువుకు బస్తా(50)కిలోలు రూ.650 వరకు తీసుకుంటున్నారు. అదే గ్రామంలో తయారు చేస్తే కేవలం రూ.200లకే తీసుకోవచ్చు. ఈ ఎరువు తయారీతో రైతులకు మేలు కలుగుతుంది. సేంద్రియ ఎరువుల వాడకం వల్ల దిగుబడి కూడా బాగుంటుందని వ్యవసాయధికారులు చెబుతున్నారు.

చర్యలు తీసుకుంటా



తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని ఇప్పటికే పలు మార్లు గ్రామాల్లో అవగహన కల్పించాము. కొన్ని పంచాయతీల్లో అమలు అవుతుంది. తడి చెత్తను వానపాముతో కంపోస్టు షెడ్లలో వేసి సేంద్రియ ఎరువు తయారు చేస్తున్నాము. మరోసారి గ్రామాల్లో అవగహన కల్పించి పూర్తి స్థాయిలో అమలుకు చర్యలు తీసుకుంటాము.

– శ్రీనివాస్, ఎంపీడీఓ, దౌల్తాబాద్

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీరారెడ్డి



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న రఘువీరారెడ్డి

ధారూరు: గ్రామాలు, తండాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీరారెడ్డి పేర్కొన్నారు. ధారూరు మండలంలోని ఎబ్బనూర్ గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయనుందన్నారు. ఇళ్లులేని ప్రతి పేదవారికి పక్కా ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందు కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయనుందన్నారు. రానున్న నాలుగు సంవత్సరాల్లో ధారూరు మండలాన్ని అభివృద్ధి చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ధారూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాన్‌సింగ్, ధారూరు ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్లు విజయభాస్కర్‌రెడ్డి, లింగనపల్లి అశోక్ ముదిరాజ్‌లు, ఎబ్బనూర్ మాజీ సర్పంచు రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బల్వంత్‌రెడ్డి, నాగయ్య, ఆనంద్, మల్‌రెడ్డి, భూపాల్, రాంచంద్రయ్య, నర్సింహులు, సామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పరామర్శ

పెద్దేముల్: మారేపల్లి గ్రామ మాజీ సర్పంచ్, మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు బల్వంత్‌రెడ్డి మాతృమూర్తి పట్లోళ్ల పద్మమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డితో మారేపల్లి గ్రామానికి వెళ్లి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వారితో పాటు పెద్దేముల్ జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ధారాసింగ్, తాండూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి, కోటపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, కరుణం పురుషోత్తమరావు, మైపాల్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, బస్వరాజ్, ప్రకాశం, సాయిపూర్ నర్సిములు, డివై. నర్సిములు, ఉప్పరి మల్లేశం, కిరణ్‌కుమార్, సంజీవరెడ్డి, విజయకుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ రూరల్‌లో..

కొడంగల్ రూరల్: పట్టణంలోని ఇంద్రనగర్‌లో కుమ్మరి కిష్టయ్య, బాలాజీనగర్‌లోని తలారి బుగ్గమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఉదయం మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తలారి శేఖర్, మోహన్, ఓంప్రకాశ్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

దోమలో..

దోమ: మండల కేంద్రానికి చెందిన రఫిక్‌తో పాటు మోత్కూర్ గ్రామానికి చెందిన వెంకటయ్య అనారోగ్యాలతో ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. దోమ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు బిచ్చిరెడ్డి, మోత్కుర్ గ్రామానికి చెందిన చాకలి శ్రీనివాస్ ఆదివారం బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా తమవంతు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖాజపాష, గ్రామస్తులు బోసు, శ్రావణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బదిలీ సర్వసాధారణం



కొడంగల్ రూరల్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సంఘాయిపల్లి గ్రామస్తులు



యాలాల: తన్వీర్ ఫాతిమా, మోయిన్‌ను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

యాలాల: విధి నిర్వహణలో బదిలీలు సర్వసాధారణమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్తున్న పాఠశాల హెచ్‌ఎం తన్వీర్ ఫాతిమా, మోయిన్‌లను పాఠశాల సిబ్బంది పూలమాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి వారు చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం వారి స్థానంలో కొత్తగా చేరిన ఉపాధ్యాయులను సైతం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ షబ్బీర్, అహ్మద్, సులేమాన్, షరీఫ్, ఇస్తాక్, మౌలాన తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ రూరల్‌లో..

కొడంగల్ రూరల్: సంఘాయిపల్లి గ్రామంలోని పాఠశాలలో విధులు నిర్వహించేందుకు వచ్చిన ఉపాధ్యాయులను గ్రామస్తులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణకు వీడ్కోలు పలుకుతూ ఆయన స్థానంలో డీఎస్సీలో ఉద్యోగం పొందిన రాజేశ్వరికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు హన్మయ్య వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు. విద్యార్థుల ఎదుగుదలకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. గ్రామ కార్యదర్శి ఎండీ వాషీమ్, డీలర్ కాశప్ప, అంగన్‌వాడీ టీచర్ మైసమ్మ, ఆశ కార్యకర్త మంగమ్మ, నరహరి, నర్సప్ప పాల్గొన్నారు.

విద్యార్థులకు దేహదారుఢ్య పరీక్షలు



పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులు

కొందుర్గు: మండల కేంద్రంలోని రాజేశ్‌పటేల్ మినీ ఫంక్షన్ హాలులో న్యూమాంక్స్ కుంగ్‌ఫూ అసోషియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు సంబంధించిన 30 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ చాటారు. ప్రతిభ ఆధారంగా నిర్వాహకులు విద్యార్థులకు బెల్ట్‌లు, ప్రశంసా పత్రాలు అందజేశారు. న్యూమాంక్స్ కుంగ్‌ఫూ జిల్లా అధ్యక్షుడు రాజేశ్‌పటేల్, కుంగ్‌ఫూ తెలంగాణ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ రాము, జిల్లా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ రమేశ్, మహబూబ్‌నగర్ జిల్లా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ సత్యం, మాస్టర్లు నరేందర్, బాల్‌రాజ్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు చెక్కు అందజేస్తున్న గోపాల్

షాబాద్: అందరి సహకారంతో దేవాలయాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని మల్లన్న దేవాలయ కమిటీ సభ్యులు దోనూరి గోపాల్, పొన్న సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని సాయిరెడ్డిగూడ మల్లికార్జునస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న మల్లికార్జునస్వామి దేవాలయానికి తమ వంతు ఆర్థికసాయంగా అదే గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి దోనూరి గోపాల్ రూ.31లక్షల రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. గ్రామస్తులు ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని తద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. పురాతన దేవాలయాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సులోచన శేఖర్‌రెడ్డి, బోకుల లింగం, అంనతరెడ్డి, లక్ష్మయ్య, ఆలయ కమిటీ నిర్వాహకులు దోనూరి విఠలయ్య, శంకరయ్య, వెంకట్‌రెడ్డి, సాయిరెడ్డి, ముత్యాల్‌రెడ్డి, హన్మంతు, కరుణాకర్, అశోక్, గోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి, యాదయ్య, వేమారెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీశైలం, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ పేరు ప్రతిపాదన

మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ సమక్షంలో ఎంపిక

కందుకూరు: మహేశ్వరం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు, పెద్దమ్మతండాకు చెందిన సభావత్ కృష్ణనాయక్‌ను పార్టీ అధికారికంగా ఎంపిక చేసింది. కృష్ణనాయక్ 2001–06 వరకు పులిమామిడి ఎంపీటీసీ సభ్యుడిగా, 2006–11 వరకు అతడి భార్య గోపి ఎంపీపీగా, 2011–16 వరకు పార్టీ జిల్లా కార్యదర్శిగా, 2017–2024 వరకు పార్టీ మండల అధ్యక్షుడిగా ఆయన సేవలందించారు. కాగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి కృష్ణనాయక్‌ను ఎంపిక చేశారు. ఆయనను చైర్మన్‌గా నియామకం చేపట్టేలా ప్రభుత్వానికి ప్రతిపాదించనున్నట్లు కేఎల్ఆర్ ఈ సందర్భంగా తెలిపారు. కాగా పార్టీ తన పేరును ప్రతిపాదించడంపై కృష్ణనాయక్ సంతోషం వ్యక్తం చేశారు. జెడ్పీటీసీ మాజీ సభ్యులు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, కప్పాటి పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరిన సర్వే పంచాయితీ

- హెచ్‌ఎం, యువకుడి పరస్పర ఫిర్యాదు
- రాజీతో సద్దుమణిగిన వివాదం

తాండూరు రూరల్: మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో ఇంటింటి సర్వే పంచాయతీ పోలీస్‌స్టేషన్‌కు చేరింది. మూడు రోజుల క్రితం హెచ్‌ఎం బాబ్యనాయక్‌తో పాటు పలువురు ఎన్యుమరేటర్లు పాఠశాలలో సర్వే నిర్వహించారు. ఈ విషయమై గ్రామ యువకుడు చిరంజీవితో పాటు పలువురు యువకులు హెచ్‌ఎంను ప్రశ్నించారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వివాదం నెలకొంది. అనంతరం హెచ్‌ఎం, యువకుడి పరస్పరం కరన్‌కోట్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేసుకున్నారు. హెచ్‌ఎం తరుపున కొందరు ఉపాధ్యాయులు, యువకుడి తరుపున బీజేపీ నాయకులు స్టేషన్‌కు చేరుకున్నారు. ఇరువురిని సముదాయించి రాజీ కుదిర్చారు. ఈ విషయమై ఎస్‌ఐ విఠల్ రెడ్డిని వివరణ కోరగా ఇరువురు ఫిర్యాదు చేశారని, పెద్దల సమక్షంలో రాజీ కుదుర్చుకున్నారని పేర్కొన్నారు. దీంతో ప్రస్తుతం వారు ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.

50 శాతం సర్వే పూర్తి

ఎంపీడీఓ విశ్వప్రసాద్

తాండూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే తాండూరు మండలంలో 50 శాతం పూర్తయ్యిందని ఎంపీడీఓ విశ్వప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో మొత్తం 14,700 కుటుంబాలు ఉన్నాయని, ఆదివారం సాయంత్రం వరకూ 8,078 కుటుంబాల సర్వే పూర్తయ్యిందని తెలిపారు. పది రోజుల్లో మిగత సర్వే కూడా పూర్తి చేస్తామని ఆయన వివరించారు. మండలంలో 33 గ్రామ పంచాయతీల్లో 14,700 కుటుంబాలకు అదనంగా మరో 300 కుటుంబాలు పేరిగే అవకాశం ఉందని విశ్వప్రసాద్ తెలిపారు. సర్వేకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని పేర్కొన్నారు.

పద్మశాలీలు ఆర్థికంగా ఎదగాలి

సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు



నర్సింలుకు నియామకపత్రం అందజేస్తున్న సుధాకర్‌రావు

షాబాద్: పద్మశాలీలు ఆర్థికంగా ఎదగాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు అన్నారు. ఆదివారం నగరంలో మండల పరిధిలోని సర్దార్‌నగర్ మాజీ సర్పంచ్ మునగపాటి నర్సింలును పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకొని నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పద్మశాలీలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎనికైన నర్సింలు మాట్లాడుతూ.. ఉపాధ్యక్షుడిగా తనను ఎనుకున్నందుకు జిల్లా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో పద్మశాలీలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు.

సింహగర్జనను విజయవంతం చేయండి

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ నర్సిమయ్య

షాద్‌నగర్‌రూరల్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా హైద్రాబాద్‌లో నిర్వహించనున్న మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ నర్సిమయ్య పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని సాయిరాజా ఫంక్షన్‌హాలులో మాల మహానాడు ఆధ్వర్యంలో ×హలో మాల–ఛలో హైద్రాబాద్* కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ నర్సిమయ్య హాజరై కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ వారసులుగా రాజ్యాంగ హక్కులను కాపాడుకుందామన్నారు. మాలల ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు చేపట్టనున్న ఉద్యమంలో ప్రతి మాల భాగస్వాములు కావాలని సూచించారు. మాలలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న హైద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మధ్యాహ్నం 12 గంటలకు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, సభకు మాల మేధావులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు గోపాల్, యాదగిరి, కేశవులు, మహేశ్, డాక్టర్ బుచ్చిబాబు, అర్జున్‌కుమార్, భీష్వరామకృష్ణ, నర్సింలు, రామకృష్ణ, రాంచందర్, మహేందర్, కృష్ణ, వేణుగోపాల్, రఘురాం, కుమార్, డాక్టర్ బాలు, శేఖర్, నరేష్, అశోక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ముమ్మరంగా సమగ్ర సర్వే

- ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరిస్తున్న ఎన్యుమరేటర్లు
- సర్వేను పరిశీలిస్తున్న సూపర్‌వైజర్లు, ఎంపీడీఓలు



షాద్‌నగర్‌రూరల్: సర్వే పత్రాలను అధికారులకు అందజేస్తున్న ఇబ్రహీం

షాద్‌నగర్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేతో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండీ.ఇబ్రహీం అన్నారు. ఆదివారం ఫరూఖ్‌నగర్‌లో చేపట్టిన కులగణణ సర్వేలో భాగంగా ఎండీ.ఇబ్రహీం కుటుంబ వివరాల సర్వే పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులాల ఆధారంగా రిజర్వేషన్లను కల్పించడంతో పాటుగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేసేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో కుల గణనపై స్పష్టమైన ప్రకటన చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం తీసుకురావడమే లక్ష్యంగా రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కులగణనకు ప్రజలందరూ పూర్తి సహాయ సహకారాలను అందించాలని కోరారు.

చేవెళ్ల: మండలంలోని ఆయా గ్రామాల్లో ఎన్యుమరేటర్లు ఇంటింటికీ తిరిగి సర్వే వివరాలను అడిగి నమోదు చేసుకున్నారు. ప్రజలు ఎన్యుమరేటర్లకు సహకారం అందిస్తున్న అక్కడక్కడ కొంతమంది తమ వివరాలు చెప్పేందుకు నిరాకరిస్తున్నట్లు చెబుతున్నారు. సర్వేను మండలంలోని సూపర్‌వైజర్లు తనిఖీలు చేస్తున్నారు.

సర్వే దేశానికే ఆదర్శం

కేశంపేటఫ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులాల సర్వే దేశానికే ఆదర్శమని జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను విశాల ఆదివారం పరిశీలించారు. అనంతరం తమ కుటుంబ వివరాలను ఎన్యుమరేటర్లకు అందించిన అనంతరం మాట్లాడుతూ.. సర్వేలో రాష్ట్రానికి చెందిన ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.



చేవెళ్ల: సర్వే నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు శ్రీధర్



వివరాలను అందిస్తున్న జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు తాండ్ర విశాల